www.eenadupratibha.net

# డీఎస్సీ - 2000

## సెకండరీ గ్రేడ్ టీచర్స్ ప్రీవియస్ పేపర్

**1.** 'విద్యార్థులు మానవుడి గత చరిత్ర, వర్తమానానికి మధ్య ఉండే సంబంధాన్ని గమనిస్తారు' అనే ప్రధాన సామర్థ్యానికి కిందివాటిలో ఏది సరైన ఉప సామర్థ్యం?

1) జీవితంలో పని ప్రాముఖ్యాన్ని గుర్తిస్తారు 2) పనిముట్లలో వచ్చిన క్రమరూప ప్రగతిని గమనిస్తారు
3) పాఠశాల, ఆస్పత్రి లాంటి పబ్లిక్ స్థలాల ప్రాముఖ్యాన్ని గుర్తిస్తారు 4) ఇల్లు ఆవశ్యకతను ప్రశంసిస్తారు

**2.** కిందివాటిలో ఏది జాతీయ కరికులమ్‌లోని 10 మౌలిక అంశాల్లో ఒకటి కాదు?

1) స్త్రీ పురుషుల సమానత్వం 2) రోడ్డు భద్రత విద్య 3) పరిసరాల పరిరక్షణ 4) చిన్న కుటుంబ భావన

**3.** కింది జాతీయ విద్యావిధానాల్లో దేని ప్రకారం ఒ.బి.బి. పథకాన్ని అమలుపరుస్తున్నారు?

1) జాతీయ విద్యా విధానం, 1986 2) జాతీయ విద్యా విధానం, 1968
3) జాతీయ విద్యా విధానం, 1950 4) జాతీయ విద్యా విధానం 1991

**4.** అంశాలు, పదాలు, భావాలను వర్గీకరించడం ఏ లక్ష్యం కిందికి వస్తుంది?

1) జ్ఞానం 2) అవగాహన 3) సంశ్లేషణ 4) విశ్లేషణ

**5.** ఒక కృత్యం ముఖ్య లక్షణం?

1) ఆలోచనను రేకెత్తించేదిగా ఉండాలి 2) ఆసక్తికరంగా ఉండాలి
3) విద్యార్థులందరూ పాల్గొనేలా ఉండాలి 4) పైవన్నీ

**6.** గ్రామంలోని 'వృత్తులు' అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి అత్యంత ఉపయుక్తమైన పద్ధతి (టెక్నిక్)?

1) కథలు చెప్పడం 2) అనుకరణ 3) నాటకీకరణ 4) మూకాభినయం

**7.** సాంఘిక శాస్త్ర బోధనలో క్షేత్ర పర్యటన ఉద్దేశం?

1) చర్చకు అవకాశం కల్పించడం 2) విద్యార్థులకు ప్రత్యక్షానుభవం కలగజేయడం
3) ఉపాధ్యాయుడి పనిభారం తగ్గించడం 4) సిలబస్ పూర్తిచేయడం

**8.** సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా చరిత్రలో యుద్ధాల గురించి బోధించేటప్పుడు మీరు దేనికి ప్రాధాన్యం ఇవ్వాలి?

1) యుద్ధంలో ఎవరు నెగ్గారు, ఎవరు ఓడారు? 2) యుద్ధాలకు కారణాలు
3) యుద్ధ ఫలితాలు, ప్రజల జీవనంపై వాటి ప్రభావం 4) యుద్ధ ఘట్టాలు

**9.** యశ్‌పాల్ కమిటీ ముఖ్య ఉద్దేశం ఏమిటి?

1) ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంపొందించడం 2) ఒ.బి.బి. పథకాన్ని అమలుచేయడం
3) ప్రాథమిక విద్యారంగాన్ని పునర్ వ్యవస్థీకరించడం 4) విద్యార్థులపై భారాన్ని తగ్గించడం

**10.** 'గృహ నిర్దేశాలు' ఇవ్వడంలో ఉద్దేశం ...........

1) విద్యార్థుల్లో క్రమబద్ధంగా చదువుకునే అలవాటును పెంపొందించడం 2) తరగతి గదిలో ఉపాధ్యాయుడి పనిని తగ్గించడం
3) తల్లిదండ్రులకు వారి పిల్లల ప్రగతిని తెలుసుకునే అవకాశమివ్వడం 4) విద్యార్థుల్లో క్రమశిక్షణను పొంపెందించడం

**11.** విద్యార్థులను స్క్రాపు పుస్తకం నిర్వహించేలా ప్రోత్సహించడం ద్వారా వారిలో ఏ సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు?

1) విద్యార్థుల మధ్య సహకారం 2) జాతీయ సమైక్యత 3) జ్ఞాన సముపార్జన 4) విషయ సేకరణ

**12.** 'వివిధ యుగాల్లో రవాణా సౌకర్యాల కథ' అనే అంశాన్ని బోధించడానికి ఏ పద్ధతి అనుకూలంగా ఉంటుంది?

1) కథన పద్ధతి 2) చర్చా పద్ధతి 3) ప్రకల్పనా పద్ధతి 4) ప్రశ్నోత్తర పద్ధతి

**13.** ప్రపంచంలోకెల్లా మిక్కిలి పెద్దదైన బౌద్ధస్థూపం ఎక్కడ ఉంది?

1) అంగ్‌కోర్‌వాట్ 2) అమరావతి 3) బోరోబుదూరు 4) సార్‌నాథ్

www.eenadupratibha.net

**14.** ఆంధ్ర రాష్ట్రంలో నీటి పారుదలకు మూలాధారం?

1) గొట్టపు బావులు 2) చెరువులు 3) ఇతర బావులు 4) కాలువలు

**15.** గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయడానికి ఆ గ్రామంలో ఉండాల్సిన జనాభా?

1) 800 2) 1000 3) 300 4) 500

**16.** నగరపాలక సంస్థ వివేచనాత్మక విధులకు ఉదాహరణ-

1) నగర పారిశుద్ధ్యం 2) గ్రంథాలయాలు 3) విద్య 4) ప్రజారోగ్యం

**17.** బియ్యం నుంచి ఇడ్లీలు తయారుచేయడం దేనికి ఉదాహరణ?

1) స్థల ప్రయోజనం 2) కాల ప్రయోజనం 3) స్థల, ఆకార ప్రయోజనం 4) ఆకార ప్రయోజనం

**18.** దారిద్ర్యరేఖను దేన్ని బట్టి నిర్ణయిస్తారు?

1) కుటుంబ వినియోగ వ్యయాల స్థాయిని బట్టి 2) జాతీయాదాయం

3) ఆర్థిక శాఖ తయారు చేసిన రేఖ ఆధారంగా 4) కుటుంబాల సగటు ఆదాయాన్ని బట్టి

**19.** విధాన సభ సభ్యుల సంఖ్య దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) రాష్ట్ర విస్తీర్ణం 2) రాష్ట్ర జనాభా 3) ప్రజల డిమాండ్ 4) జనాభా

**20.** తంజావూరులోని బృహదీశ్వర ఆలయాన్ని ఎవరు కట్టించారు?

1) రాజరాజచోళుడు 2) కులోత్తుంగుడు 3) విజయాలయుడు 4) మొదటి పులకేశి

**21.** 'గంగైకొండ' బిరుదు పొందిన చోళరాజు ఎవరు?

1) మొదటి రాజేంద్ర చోళుడు 2) కులోత్తుంగుడు 3) విజయాలయుడు 4) రాజరాజ చోళుడు

**22.** ఆంధ్రప్రదేశ్‌లో మైకా అధికంగా లభించే జిల్లా?

1) ఖమ్మం 2) ఆదిలాబాద్ 3) నెల్లూరు 4) పశ్చిమ గోదావరి

**23.** గ్రినిచ్‌లో రాత్రి 12 గంటల సమయమైనప్పుడు భారతదేశంలో సమయం ఎంత?

1) ఉదయం 5.30 గంటలు 2) ఉదయం 6 గంటలు 3) ఉదయం 3.30 గంటలు 4) ఉదయం 4.30 గంటలు

**24.** కృష్ణదేవరాయలు సాహిత్య గోష్ఠులను నిర్వహించే భవనాలను ఏమని పిలిచేవారు?

1) భువన విజయం 2) శారదా నిలయం 3) అష్టదిగ్గజ నిలయం 4) ప్రబంధ నిలయం

**25.** సింధూ నాగరికత కాలంలోని ప్రజలకు తెలియని జంతువు?

1) గుర్రం 2) ఎద్దు 3) గొర్రె 4) పిల్లి

**26.** ప్రపంచంలో కాఫీ ఉత్పత్తి, ఎగుమతిలోనూ ప్రముఖ స్థానంలో ఉన్న దేశం?

1) కెనడా 2) ఇండియా 3) చైనా 4) బ్రెజిల్

**27.** ప్రపంచ ప్రసిద్ధి చెందిన గ్రీకు నాగరికత వర్ధిల్లిన ప్రాంతం ............

1) గడ్డిభూములు 2) టండ్రా ప్రాంతం 3) మధ్యధరా ప్రాంతం 4) రుతుపవన భూములు

**28.** వాస్కోడిగామా అనే పోర్చుగీసు నావికుడు 'కాలికట్'ను ఎప్పుడు చేరుకున్నాడు?

1) 1500 2) 1498 3) 1568 4) 1515

**29.** వడ్డీరేటు కిందివాటిలో దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) దిగుమతులు 2) వడ్డీ వ్యాపారస్థుడి సామర్థ్యం 3) ద్రవ్య సరఫరా, డిమాండ్ 4) వ్యాపార చక్రాలు

**30.** స్థూల ఆర్థికశాస్త్రం ఎప్పుడు విస్తృత ప్రచారంలోకి వచ్చింది?

1) 1930 2) 1931 3) 1936 4) 1935

**31.** సూర్యుడు ప్రతి సంవత్సరం మకర రేఖపై ఏ తేదీన నడినెత్తిన ఉంటాడు?

1) ప్రతి సంవత్సరం జులై 22న 2) ప్రతి సంవత్సరం జూన్ 21న

3) ప్రతి సంవత్సరం సెప్టెంబరు 21న 4) ప్రతి సంవత్సరం డిసెంబరు 22న

www.eenadupratibha.net

**32.** చిత్రంలో సూచించబడినది



1) భూపవనం
2) సముద్ర పవనం
3) ప్రపంచ పవనం
4) రుతుపవనం

**33.** ఉత్పత్తిలో వినియోగ వస్తువులకు ప్రాధాన్యం ఇస్తే దేశ ఆర్థిక పరిస్థితి ............

1) అంధకారంగా ఉంటుంది 2) ఉజ్వలంగా ఉంటుంది 3) కుంటుపడుతుంది 4) ఏమీ మారరు

**34.** పట్టణవాసుల శాతం పెరగడం ............

1) ఆర్థికాభివృద్ధికి సూచన 2) పట్టణాభివృద్ధికి సూచన
3) ఉద్యోగావకాశాల అభివృద్ధికి సూచన 4) పారిశ్రామికాభిద్ధికి సూచన

**35.** ఈ చిత్రంలో దేవాలయాన్ని గుర్తించండి.



1) తంజావూరు
2) రామప్ప
3) కాళహస్తి
4) బేలూరు

**36.** 'సంగం' అంటే?

1) కవి పండిత పరిషత్తు 2) కూడలి 3) దేశం 4) గ్రంథం

**37.** విజ్ఞాన శాస్త్రాలను ఇతర విషయాలతో సహ సంబంధం కలిగించడం?

1) కష్టమైంది 2) సులువైంది 3) ఇవేవీకావు 4) మౌలికమైంది

**38.** ఆపరేషన్ బ్లాక్ బోర్డ్ పథకంలో సరఫరా చేసిన బోధనా పేటిక?

1) ప్రాథమిక విజ్ఞాన శాస్త్ర బోధనా పేటిక 2) సమగ్ర విజ్ఞాన శాస్త్ర బోధనా పేటిక
3) భౌతిక శాస్త్ర బోధనా పేటిక 4) జీవశాస్త్ర బోధనా పేటిక

**39.** ప్రాజెక్ట్ పద్ధతికి బాగా సరిపోయే అంశం?

1) కప్ప జీర్ణవ్యవస్థ 2) పక్షుల అధ్యయనం 3) ఆక్సిజన్ తయారీ 4) మానవ శరీరం

**40.** కొఠారి ప్రకారం శాస్త్రం అంటే?

1) ప్రయోగాలు చేయడం 2) చేయడం 3) ఆధునికత 4) కొత్తదనం

**41.** 'వాణిజ్య పంటలు – చీడలు, తెగుళ్ల'ను ప్రతిభావంతంగా బోధించడానికి ఉపయోగపడేవి?

1) చార్టులు 2) నమూనాలు 3) క్షేత్ర పర్యటనలు 4) డయోరమ

**42.** జీవుల స్పెసిమన్‌లను ఎక్కువ కాలం భద్రపరచడానికి అనువైంది?

1) తడిగా భద్రపరచడం 2) పొడిగా భద్రపరచడం 3) నీటిలో భద్రపరచడం 4) పొడిగా, తడిగా భద్రపరచడం

**43.** తరగతి గదిలో ఉపాధ్యాయుడు అనుసరించాల్సిన తగిన మూల్యాంకనా పద్ధతి?

1) సమగ్ర మూల్యాంకనం 2) నిర్మాణాత్మక మూల్యాంకనం
3) సమస్యా నిర్ధారక మూల్యాంకనం 4) అంశాలవారీ మూల్యాంకనం

**44.** 'కిరోసిన్ పంపు పనిచేసే విధానం' బోధించడానికి అనువైన పద్ధతి?

1) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి 2) ఉపన్యాస పద్ధతి 3) హ్యూరిస్టిక్ పద్ధతి 4) ప్రయోగ పద్ధతి

**45.** ప్రతి సంవత్సరం జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఏప్రిల్ 7 2) ఫిబ్రవరి 28 3) డిసెంబరు 1 4) మే 8

**46.** ప్రయోగాలు/కృత్యాలు చేయడం దేనికి సంబంధించింది?

1) అవగాహన 2) జ్ఞానం 3) నైపుణ్యం 4) అభినందన

www.eenadupratibha.net

**47.** జ్ఞానేంద్రియాలు ఎన్ని? అవి ఏవి? ఈ ప్రశ్న లక్ష్యం

1) అవగాహన 2) జ్ఞానం 3) నైపుణ్యం 4) వినియోగం

**48.** పరిసరాల విజ్ఞానం – 2 బోధనకు అనువైన బోధన?

1) యూనిట్ ఆధార బోధన 2) ఉపాధ్యాయ ఆధార బోధన 3) పాఠ్య పుస్తకాధార బోధన 4) కృత్యాధార బోధన

**49.** bలో $a\% = p$, aలో $b\% = q$అయితే p, q ల మధ్య సంబంధం?

1) $q < p$ 2) $p < q$ 3) $p + q = 0$ 4) $p = q$

**50.** ఒక ఘనం సంపూర్ణతల వైశాల్యం 150 చ.సెం.మీ. అయితే దాని ఘనపరిమాణం (ఘన సెం.మీ.లలో)

1) 125 2) 300 3) 120 4) 100

**51.** $1000_{(2)} + 100_{(2)}$ విలువ ..........

1) $1100_{(2)}$ 2) $1010_{(2)}$ 3) $11000_{(2)}$ 4) $1001_{(2)}$

**52.** ఒక రైలు గంటకు 1 కి.మీ. అయితే అది 9 సెకన్లలో వెళ్లే దూరం ఎంత?

1) 3.5 మీ. 2) 2.5 మీ. 3) 5 మీ. 4) 1.5 మీ.

**53.** 8 మంది ఉన్న కుటుంబానికి 20 రోజులకు సరిపడే ఆహారం విలువ రూ.240. అయితే 12 మంది ఉన్న కుటుంబానికి 15 రోజులకు సరిపడే ఆహారం విలువ ఎంత?

1) రూ.180 2) రూ.300 3) రూ.360 4) రూ.270

**54.** సహజ సంఖ్యల సమితి ఏ ధర్మాన్ని సంతృప్తిపరచదు?

1) విలోమ ధర్మం 2) సంవృత ధర్మం 3) స్థిత్యంతర ధర్మం 4) సహచర ధర్మం

**55.** 18 మీ. పొడవు, 1 మీ. పొడవున్న చెక్క గుడ్డను 12 సమానమైన ముక్కలుగా చేస్తే ఒక్కో ముక్క వైశాల్యం ఎంత?

1) 1.5 చ.మీ. 2) 3 చ.మీ. 3) 3.5 చ.మీ. 4) 2 చ.మీ.

**56.** $\angle A$, $\angle B$ కోణాలు సంపూరక కోణాలైతే వాటి మొత్తం విలువ?

1) $120°$ 2) $90°$ 3) $180°$ 4) $45°$

**57.** $2x + \frac{1}{3y} = 6$, $2x - \frac{1}{3y} = \frac{-1}{2}$ అయితే $4x^2 - \frac{1}{9y^2}$ విలువ ఎంత?

1) $-3$ 2) 3 3) $-12$ 4) 36

**58.** రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంత అకరణీయ సంఖ్యలు ఉంటే అది ఏ ధర్మం?

1) గుణకార ధర్మం 2) సంకలన 3) వ్యవకలన 4) సాంద్రత

**59.** x, yల అనుపాత మధ్యమం?

1) $\frac{x + y}{2}$ 2) $xy$ 3) $\sqrt{xy}$ 4) $\frac{x}{y}$

**60.** ఒక క్రమ అష్టభుజి అంతర కోణం ...........

1) $90°$ 2) $135°$ 3) $12°$ 4) $60°$

**61.** a, bలు రెండు సంఖ్యలు $a = b$ అయితే $b = a$ అవుతుంది. ఈ సంఖ్యా ధర్మం?

1) సంక్రమణ ధర్మం 2) పరావర్తన ధర్మం 3) పైవేవీకావు 4) సౌష్ఠవ ధర్మం

**62.** ఒక ఆటస్థలం దీర్ఘచతురస్రాకారంగా ఉంది. దాని పొడవు 7 కి.మీ., వెడల్పు 5 కి.మీ. దాని చుట్టూ ఒక విద్యార్థి 12 సార్లు పరుగెత్తితే అతడు పరుగెత్తిన దూరం కి.మీ.లలో

1) 24 2) 12 3) 288 4) 388

**63.** సగం కంటే 4 తక్కువైన సంఖ్యకు సంఖ్యారూపం ...........

1) $\frac{x}{2} - 4$ 2) $4 - \frac{x}{2}$ 3) $2x - 4$ 4) $\frac{x - 4}{2}$

**64.** A ఆదాయం B ఆదాయం కంటే 20% అధికం. అయితే వారి ఆదాయాల నిష్పత్తి ఎంత?

1) 1 : 20  2) 5 : 6  3) 1 : 6  4) 6 : 5

**65.** $16^{x+1} = \frac{64}{4^x}$ అయితే x విలువ?

1) 2  2) $\frac{1}{3}$  3) 4  4) 3

**66.** 13.46719 కి.మీ. దూరాన్ని హెక్టామీటర్లలో తెలపగా దాని విలువ

1) 1346.719 హె.మీ.  2) 1.346719 హె.మీ.  3) 3.146719 హె.మీ.  4) 134.6719 హె.మీ.

**67.** ఒక వృత్త వ్యాసార్ధం r, $l$ అనే చాప రేఖ దాని కేంద్రం వద్ద $\theta°$ కోణం చేస్తే ఆ సెక్టరు వైశాల్యం?

1) $\frac{\theta}{360} \times 2\pi r$  2) $\frac{\theta}{360} \times \pi l^2$  3) $\frac{\theta}{360} \times 2\pi l$  4) $\frac{\theta}{360} \pi r^2$

**68.** అకరణీయ, కరణీయ సంఖ్యా సమితుల సమ్మేళనం

1) వాస్తవ సంఖ్యాసమితి  2) సహజ సంఖ్యా సమితి  3) సంకీర్ణ సంఖ్యాసమితి  4) సరి సంఖ్యాసమితి

**69.** ఒక దీర్ఘచతురస్ర గది పొడవు 8 మీ., వెడల్పు 6 మీ., ఎత్తు 5 మీ. అయితే ఆ గదిలో ఉంచదగిన కర్ర గరిష్ఠ పొడవు -

1) 5 మీ.  2) 6 మీ.  3) 8 మీ.  4) $\sqrt{125}$ మీ.

**70.** సమాంతర చతుర్భుజంలోని పక్క కోణాల నిష్పత్తి 5 : 7 అయితే ఆ కోణాల కొలతలు

1) 100°, 80°  2) 65°, 115°  3) 75°, 105°  4) 85°, 95°

**71.** $9l^2 - k + 4m^2$ కచ్చిత వర్గమైతే k విలువ?

1) $6l$  2) $12lm$  3) $9l^2$  4) $36l$

**72.** ఒక దీర్ఘచతురస్ర వైశాల్యం A. దాని ఒక భుజం x అయితే దాని ఒక రెండో భుజం ..........

1) $\frac{A}{x}$  2) Ax  3) $\sqrt{Ax}$  4) $\frac{x}{A}$

**73.** అన్వేషణ పద్ధతికి మూలపురుషుడు

1) స్కిన్నర్  2) ప్రొ. ఆర్మ్‌స్ట్రాంగ్  3) థారన్‌డైక్  4) డాక్టర్ కిల్‌పాట్రిక్

**74.** విద్యార్థులతో కొన్ని వృత్తాల చుట్టుకొలతలు దారంతోనూ, వ్యాసాలు విభాగినితోనూ కొలిపించి, పట్టిక ద్వారా వాటి నిష్పత్తి ఇంచుమించు ఒకటేనని తెలియజేసే పద్ధతి ............

1) ప్రయోగశాల పద్ధతి  2) ప్రాజెక్ట్ పద్ధతి  3) సంశ్లేషణ పద్ధతి  4) ఆగమన పద్ధతి

**75.** విషయనిష్ఠ పరీక్షలకు ఒక ఉదాహరణ ............

1) వ్యాసరూప ప్రశ్నలు  2) నిజం – అబద్ధం ప్రశ్నలు
3) లఘు సమాధానం కోరే ప్రశ్నలు  4) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

**76.** నూతన మూల్యాంకనా విధానంలో వార్షిక పరీక్షలకు ఇచ్చే భారత్వం (Weightage)

1) 50 శాతం  2) 25 శాతం  3) 100 శాతం  4) 75 శాతం

**77.** బ్లూమ్స్ సూచించిన వర్గీకరణలో, జ్ఞానాత్మక క్షేత్రంలోని అనుక్రమణికలోని రెండో లక్ష్యం

1) అవగాహన  2) జ్ఞానం  3) నైపుణ్యం  4) వినియోగం

**78.** వినియోగ లక్ష్యం ఒక స్పష్టీకరణ ............

1) నూతన పద్ధతులను సూచించడం  2) దోషాలను గుర్తించి సరిచూడటం
3) ఫలితాలను సరిచూడటం  4) ఇచ్చిన కొలతలను బట్టి పటాలు, రేఖాచిత్రాలు గీయడం

**79.** మనోగణితాన్ని ప్రతి రోజు అడిగితే, విద్యార్థుల్లో పెంపొందే సామర్థ్యం ............

1) కృత్యాధార అభ్యసనం  2) కచ్చితత్వం
3) గణితం నేర్చుకోవాలనే ఉత్సుకత  4) వేగం

**80.** వార్షిక పథకం తయారు చేయడంలోని ప్రధాన సోపానాల్లో ఒకటి ............
1) ఒక యూనిట్ బోధించడానికి విద్యార్థి పూర్వజ్ఞానం 2) సాధించాల్సిన లక్ష్యాల జాబితాను తయారు చేయడం
3) నియోజనాలను నిర్దేశించడం 4) బోధనా పద్ధతిని స్పష్టీకరించడం

**81.** లోప నిర్ధారణ నికష ముఖ్య లక్ష్యం ............
1) విద్యార్థి అభిరుచిని తెలుసుకోవడం 2) సమగ్ర మూల్యాంకనం
3) విద్యార్థి అభివృద్ధి, లోపాలను తెలుసుకోవడం 4) విద్యార్థి ప్రతిభను గణించడం

**82.** కిందివాటిలో పాఠ్యప్రణాళికలో చూపని అంశం ఏది?
1) బోధనా లక్ష్యాలు, స్పష్టీకరణలు 2) బోధనా విషయాలు 3) నియోజనాలు 4) వార్షిక ప్రణాళికలు

**83.** ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు గణితంలో హోమ్ వర్క్ ఇవ్వడం వల్ల కలిగే ముఖ్య ప్రయోజనం ............
1) పిల్లలు ఇంటి వద్ద కాలం వృథా చేయకుండా ఉండేలా చేయడం
2) రాతపనిలో తర్ఫీదు ఇచ్చి దస్తూరీ బాగుండేలా చేయడం
3) పిల్లలకు బడి, విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడం
4) బడిలో నేర్చుకున్న అంశాలపై తర్ఫీదు ఇచ్చి సమస్యలను సాధించడంలో నైపుణ్యం పెంచడం

**84.** ఉపాధ్యాయ నిర్మిత పరీక్షల ముఖ్యోద్దేశం ఏమిటి?
1) తరగతిలోని రెండు కక్షలను పోల్చడానికి 2) తరగతిలోని ఉత్తమ విద్యార్థిని ఎన్నుకోవడానికి
3) బోధనాభ్యాసన కృత్యాల సార్థకతను తెలుసుకోవడానికి 4) విద్యార్థిని పై తరగతులకు పంపడానికి

**85.** కంప్యూటర్ పరిభాషలో ఒక కిలోబైట్‌లో ఎన్ని బైట్‌లు ఉంటాయి?
1) 1048 2) 1000 3) 1024 4) 1124

**86.** 'లైఫ్ డివైన్' అనే పుస్తకాన్ని రాసినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి శివానంద 3) డాక్టర్ రాధాకృష్ణ 4) శ్రీ అరబిందో

**87.** భారతదేశానికి సముద్ర మార్గాన్ని కనుక్కున్నది ఎవరు?
1) ఫాహియాన్ 2) కొలంబస్ 3) వాస్కోడిగామా 4) హుయాన్‌త్సాంగ్

**88.** 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ' అనే పుస్తకాన్ని రాసినవారెవరు?
1) మహాత్మాగాంధీ 2) రవీంద్రనాథ్ టాగూర్ 3) సుభాష్‌చంద్రబోస్ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**89.** 'మైఖేలాంజిలో' కిందివాటిలో ఏ రంగానికి సంబంధించినవారు?
1) నృత్యం 2) చిత్రలేఖనం 3) శిల్పకళ 4) సంగీతం

**90.** భారతదేశంలో దశాంశ నాణేల పద్ధతిని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 1957 2) 1955 3) 1960 4) 1950

**91.** కిందివాటిలో 'డ్యూరాండ్ కప్' ఏ క్రీడకు చెందింది?
1) వాలీబాల్ 2) ఫుట్‌బాల్ 3) క్రికెట్ 4) బ్యాడ్మింటన్

**92.** అంతర్జాతీయ న్యాయస్థానం ఎక్కడ ఉంది?
1) ప్యారిస్ 2) జెనీవా 3) ది హేగ్ 4) న్యూయార్క్

**93.** ఐక్యరాజ్య సమితి చిహ్నం ఏది?
1) పావురం 2) ఆలివ్ కొమ్మ 3) గులాబీ 4) గద్ద

**94.** 1999లో లియాండర్ పేస్, మహేష్ భూపతి జోడీగా గెలుచుకున్న డబుల్స్ టేబుల్ టెన్నిస్ ఏ గ్రాండ్‌స్లామ్స్?
1) యు.యస్. ఓపెన్ వింబుల్డన్ 2) ఫ్రెంచ్ ఓపెన్ వింబుల్డన్
3) ఫ్రెంచ్ ఓపెన్, యు.యస్. ఓపెన్ 4) వింబుల్డన్, ఆస్ట్రేలియన్

**95.** ప్రపంచ పైకప్పు అని దేన్ని పిలుస్తారు?
1) రంగూన్ 2) పామీర్ 3) కౌలాలంపూర్ 4) ఏథెన్స్

www.eenadupratibha.net

**96.** భారతదేశంలో రబ్బరు అధికంగా పండే రాష్ట్రం ఏది?

1) కేరళ 2) మధ్యప్రదేశ్ 3) అస్సాం 4) ఉత్తర ప్రదేశ్

**97.** అక్టోబరు 24, 1945 ప్రాముఖ్యత ఏమిటి?

1) నానాజాతి స్థాపన 2) భారత స్వాతంత్ర్యం 3) మానవహక్కుల ప్రకటన 4) ఐక్యరాజ్యసమితి స్థాపన

**98.** అలెగ్జాండర్ ఎప్పుడు భారతదేశంపై దండెత్తాడు?

1) క్రీ.శ. 350 2) క్రీ.పూ. 326 3) క్రీ.శ. 200 4) క్రీ.శ. 225

**99.** లోక్‌సభ సభ్యుల సంఖ్య ఎంత?

1) 565 2) 250 3) 525 4) 545

**100.** మొదటి సారిగా అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన భారతీయుడు ఎవరు?

1) అమర్త్యసేన్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్ 3) సి.వి. రామన్ 4) చంద్రశేఖర్

**101.** నీలి విప్లవం దేనికి సంబంధించింది?

1) పాల ఉత్పత్తి 2) చేపల ఉత్పత్తి 3) గుడ్ల ఉత్పత్తి 4) వరి ఉత్పత్తి

**102.** సూర్య గ్రహణం ఎప్పుడు ఏర్పడుతుంది?

1) సూర్యుడికి, భూమికి మధ్యగా చంద్రుడు వచ్చినప్పుడు 2) సూర్యుడికి, చంద్రుడికి మధ్యగా భూమి వచ్చినప్పుడు

3) చంద్రుడు, సూర్యుడు భూమి ఒకే రేఖపైకి వచ్చినప్పుడు 4) చంద్రుడికి, భూమికి మధ్యగా సూర్యుడు వచ్చినప్పుడు

**103.** 2000వ సంవత్సరంలో ఒలింపిక్ క్రీడలు ఏ పట్టణంలో జరిగాయి?

1) అట్లాంటా 2) బ్యాంకాక్ 3) కైరో 4) సిడ్నీ

**104.** ఫిబ్రవరి 2000 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు జరుపుకున్న రాష్ట్రం ఏది?

1) మణిపూర్ 2) మేఘాలయ 3) అస్సాం 4) సిక్కిం

**105.** ప్రస్తుత కేంద్ర వాణిజ్య పరిశ్రమ శాఖామాత్యులు?

1) రామ్‌జెత్మలానీ 2) మురసోలి మారన్ 3) నితీష్‌కుమార్ 4) రామ్‌నాయక్

**106.** కార్బెట్ జాతీయ పార్క్ ఏ రాష్ట్రంలో ఉంది?

1) అస్సాం 2) మధ్య ప్రదేశ్ 3) ఉత్తర ప్రదేశ్ 4) బీహార్

**107.** భారతదేశ సాయుధ దళాల అత్యున్నత కమాండర్ ఎవరు?

1) సాయుధ దళాల ప్రధానాధికారి 2) భారత ప్రధానమంత్రి 3) భారత రాష్ట్రపతి 4) రక్షణ మంత్రి

**108.** ఉగాండా రాజధాని ఏది?

1) నైరోబి 2) కంపాలా 3) కేప్‌టౌన్ 4) హరారే

**109.** ఐక్యరాజ్యసమితిలో గుర్తింపు పొందిన ఆరు అధికారిక భాషల్లో ఇది ఒకటి .............

1) అరబిక్ 2) జర్మన్ 3) ఉర్దూ 4) ఇటాలియన్

**110.** మంచి సామర్థ్యం ఉన్న పిల్లలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి స్థాపించిన పాఠశాలలు .............

1) నవోదయ విద్యాలయాలు 2) కేంద్రీయ విద్యాలయాలు 3) సరస్వతీ శిశు మందిర్ 4) సంస్కృత విద్యాలయాలు

**111.** ప్రాచీన ప్రపంచ ఏడు అద్భుతాల్లో నశించిపోని ఒకే ఒక అద్భుతం ఏది?

1) లెక్సాండ్రియా ఫరోస్ 2) బాబిలోన్ హ్యాంగింగ్ గార్డెన్స్ 3) జూస్ స్టాచ్యూ 4) ఈజిప్టు పిరమిడ్స్

**112.** 'గివ్ మి బ్లడ్, ఐ విల్ గివ్ యూ ఫ్రీడం' అని అన్నవారెవరు?

1) లాలాలజపతి రాయ్ 2) బాలగంగాధర్ తిలక్ 3) సుభాష్ చంద్రబోస్ 4) చంద్రశేఖర్ అజాద్

**113.** ఒలింపిక్ క్రీడల చిహ్నం ప్రపంచంలోని అయిదు ఖండాలకు ప్రాతినిధ్యం వహించే అయిదు రంగుల వలయాలతో తయారుచేశారు. అయితే ఆసియా ఖండానికి కిందివాటిలో ప్రాతినిధ్యం వహించే వలయం ఏది?

1) ఎర్రరంగు వలయం 2) పసుపురంగు వలయం 3) ఆకుపచ్చరంగు వలయం 4) నీలిరంగు వలయం

www.eenadupratibha.net

**114.** కిందివాటిలో ఏ జన్మభూమిని 'నీరు – మీరు' జన్మభూమిగా పేర్కొంటారు?

1) 10వ 2) 11వ 3) 13వ 4) 12వ

**115.** ఫిలిప్పైన్స్‌లో చలామణి అయ్యే నాణెం ఏది?

1) పెసో 2) దీనార్ 3) రూపాయి 4) డాలర్

**116.** అయిదు ఆస్కార్ అవార్డులను గెలుచుకున్న 'అమెరికన్ బ్యూటీ' చిత్రదర్శకుడు ఎవరు?

1) కెవిన్ స్పెసీ 2) సామ్ మెండాస్ 3) కాన్రాడ్ హాల్ 4) అటెన్ బరో

**117.** కిందివాటిలో ఇచ్చిన పటం దేనికి సంకేతం .............



1) బల్బు 2) అమ్మీటరు 3) ఫ్యూజ్ 4) రియోస్టాట్

**118.** శరీర నిర్మాణక ఆహారం .............

1) ఆకుకూరలు 2) కందులు 3) నెయ్యి 4) బియ్యం

**119.** వాటర్ ఫిల్టర్‌లోని కేండిల్‌ను దేంతో తయారుచేస్తారు?

1) సున్నం 2) పింగాణి మట్టి 3) ప్లాస్టర్ ఆఫ్ పారిస్ 4) బంకమట్టి

**120.** కప్పలో రూప విక్రియను ప్రారంభించేది .............

1) థైరాక్సిన్ 2) పిట్యూటరిన్ 3) అమిలాప్సిన్ 4) టయలీన్

**121.** కేరళలో ఉన్న రాకెట్ లాంచింగ్ స్టేషన్ ఏది?

1) ఎర్నాకులం 2) త్రివేండ్రం 3) క్విలాన్ 4) తుంబ

**122.** విసర్జకావయంగా కూడా పనిచేసే జ్ఞానేంద్రియం ఏది?

1) చెవి 2) కన్ను 3) చర్మం 4) నాలుక

**123.** ధ్రువనక్షత్రం నావికులకు దేన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది?

1) గెలాక్సీ 2) దిక్కు 3) గాలి 4) వాతావరణం

**124.** పిండం తన తల్లి నుంచి ఆహారం పొందడానికి తోడ్పడేది?

1) జీర్ణనాళం 2) రక్తనాళాలు 3) జవాహిక 4) జరాయువు

**125.** రెండు సమతల దర్పణాల మధ్య కోణం $30^\circ$ ఉన్నప్పుడు ఏర్పడే ప్రతిబింబాల సంఖ్య ఎంత?

1) 5 2) 3 3) 11 4) 7

**126.** గుండె శరీర భాగాల నుంచి రక్తాన్ని సేకరిస్తున్నప్పుడు అది .............

1) సంకోచిస్తుంది 2) వ్యాకోచిస్తుంది 3) మార్పు చెందదు 4) కదులుతుంది

**127.** చంద్రుడు తన చుట్టూ తాను తిరగడానికి, అలాగే భూమి చుట్టూ తిరగడానికి పట్టే రోజులు?

1) 30 రోజులు 2) $29\frac{1}{2}$ రోజులు 3) $91\frac{1}{2}$ రోజులు 4) 29 రోజులు

**128.** 1991 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలోని మానవ జనాభా ఎంత? (మిలియన్లలో)

1) 834.93 2) 843.93 3) 883.39 4) 838.39

**129.** $KOH + H_2SO_4 \rightarrow K_2SO_4 + H_2O$ దీనికి సమతులనం చేసిన సమీకరణం ............

1) $KOH + H_2SO_4 \rightarrow 2\,K_2SO_4 + H_2O$ 2) $2\,KOH + H_2SO_4 \rightarrow K_2SO_4 + H_2O$

3) $2\,KOH + H_2SO_4 \rightarrow K_2SO_4 + 2\,H_2O$ 4) $KOH + H_2SO_4 \rightarrow K_2SO_4 + 2\,H_2O$

**130.** సాధారణంగా మనం నిమిషానికి ఎన్నిసార్లు శ్వాసిస్తాం?

1) 5 – 8 సార్లు 2) 15 – 16 సార్లు 3) 8 – 15 సార్లు 4) 50 – 80 సార్లు

www.eenadupratibha.net

**131.** గాలిలో నత్రజని శాతం ఎంత?

1) 87.32 2) 78.32 3) 77.23 4) 78.23

**132.** మానవ గర్భావధి కాలం ఎంత? (రోజుల్లో)

1) 270 – 280 2) 170 – 180 3) 260 – 270 4) 370 – 380

**133.** కిందివాటిలో ఉష్ణనిరోధకాలకు ఉదాహరణ ...........

1) రాగి, ఇనుము 2) రాగి 3) అల్యూమినియం 4) నీరు, గాజు

**134.** మనకు స్వచ్ఛమైన గాలి ఇచ్చే ప్రదేశం ఏది?

1) తీగ కంచె ఉండే మైదానం 2) మైదానం

3) ఇళ్లతో ఆవరించి ఉండే మైదానం 4) చెట్లతో ఆవరించి ఉండే మైదానం

**135.** కాఫీ, టీ మరకలను దేంతో తొలగించవచ్చు?

1) సున్నపు నీరు 2) బోరాక్స్ + మరుగు నీరు 3) బోరాక్స్ 4) మరుగు నీరు

**136.** కిందివాటిలో నీటి ద్వారా పరాగ సంపర్కం మొక్క ఏది?

1) వింకా – రోజియా 2) వాటర్ మిలన్ (పుచ్చకాయ) 3) క్విస్‌కాలిస్ 4) వాలిస్‌నేరియా

**137.** ఊరగాయలను నిల్వ ఉంచేది ............

1) ఉప్పు 2) నూనె 3) ఎండ బెట్టడం 4) నూనె, ఉప్పు

**138.** ఎండోసల్ఫాన్ ఏ చీడను నియంత్రిస్తుంది?

1) పేను పురుగు 2) వేరు పురుగు 3) గొంగళి పురుగు 4) ఆకు ముడత పురుగు

**139.** కిందివాటిలో జడవాయువు కానిదేది?

1) క్లోరిన్ 2) ఆర్గాన్ 3) గ్జినాన్ 4) క్రిప్టాన్

**140.** అల్లం ఒక ............

1) కార్మ్ 2) రైజోమ్ 3) లశునం 4) దుంప

**141.** ఏ క్రోమోజోమ్‌ల కలయిక వల్ల ఆడ శిశువు జన్మిస్తుంది?

1) 2X క్రోమోజోమ్‌లు 2) YY క్రోమోజోమ్‌లు 3) XX క్రోమోజోమ్‌లు 4) XY క్రోమోజోమ్‌లు

**(142 – 170) : ఎడ్యుకేషనల్ సైకాలజీ ప్రశ్నలు**

**ANSWERS**

**1-2; 2-2; 3-1; 4-2; 5-4; 6-3; 7-2; 8-3; 9-4; 10-1; 11-4; 12-1; 13-3; 14-4; 15-4; 16-2; 17-3; 18-1; 19-2; 20-1; 21-1; 22-3; 23-1; 24-1; 25-1; 26-4; 27-3; 28-2; 29-3; 30-3; 31-4; 32-2; 33-3; 34-1; 35-2; 36-1; 37-4; 38-1; 39-2; 40-2; 41-3; 42-4; 43-1; 44-1; 45-2; 46-3; 47-2; 48-4; 49-4; 50-1; 51-3; 52-2; 53-4; 54-1; 55-1; 56-3; 57-1; 58-4; 59-3; 60-2; 61-4; 62-2; 63-1; 64-4; 65-2; 66-4; 67-4; 68-1; 69-4; 70-3; 71-2; 72-1; 73-2; 74-1; 75-2; 76-1; 77-1; 78-1; 79-4; 80-2; 81-3; 82-4; 83-4; 84-3; 85-3; 86-4; 87-3; 88-4; 89-2; 90-1; 91-2; 92-3; 93-2; 94-2; 95-2; 96-1; 97-4; 98-2; 99-4; 100-1; 101-2; \102-1; 103-4; 104-1; 105-2; 106-3; 107-3; 108-2; 109-1; 110-1; 111-4; 112-3; 113-2; 114-4;115-1; 116-2; 117-3; 118-2; 119-2; 120-1; 121-4; 122-3; 123-2; 124-4; 125-3; 126-2; 127-2; 128-2; 129-3; 130-2; 131-2; 132-1; 133-4; 134-4; 135-2; 136-2; 137-4; 138-3; 139-1; 140-2; 141-3.**

www.eenadupratibha.net